సాక్షి
కాకినాడ
మంగళవారం । 14 । మే । 2024



తలకాయలు లేచిపోతాయ్

ఎవరొస్తారో చూస్తాం.. తలకాయలు లేచిపో తాయంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులపై కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ బెదిరింపులకు దిగారు.

8లో



సూర్యప్రభ వాహనంపై వీరేశ్వరుడు

నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు మూడు రోజులుగా వైభవంగా జరుగుతున్నాయి.

గరిష్ఠం/కనిష్ఠం
39.0°/24.0°

	గరిష్ఠం	కనిష్ఠం
రాజమహేంద్రవరం	39.0	24.0
కాకినాడ	36.7	26.0
అమలాపురం	39.0	28.0

ఓటెత్తి.. సంక్షేమానికి జైకొట్టి..



ఏటిమొగలో బారులు తీరిన ఓటర్లు

- పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన మహిళలు
- సూరీడు చుర్రుమంటున్నా.. రాత్రి పొద్దుపోయినా.. పట్టుదలతో ఓటు దీక్ష
- జిల్లాలో 73.33 శాతం పోలింగ్
- రాత్రి 10 తరువాత కూడా కొనసాగింపు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: 'మీ ఇంటిలో మంచి జరిగి ఉంటేనే ఓటేయండి' అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే అన్న మాటలను ప్రజలు ప్రధానంగా మహిళలు నిజం చేసి చూపించారు. తమ కుటుంబాలకు సంక్షేమ ప్రదాతగా నిలిచి, భరోసా అందించిన వైఎస్సార్ సీపీకి ఓటెత్తి జైకొట్టారు. కుట్రలు, కుతంత్రాలతో ప్రతిపక్షాలన్నీ కట్టకట్టుకుని కూటమి కట్టినా.. ఓటర్లు మాత్రం వైఎస్సార్ సీపీ వైపే మొగ్గు చూపారు. నడినెత్తిన సూరీడు చుర్రుమంటున్నా, రాత్రి పది గంటలయినా లెక్క చేయకుండా మహిళలు పెద్ద ఎత్తున **ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లో గంటల తరబడి నిరీక్షించారు. గడచిన ఐదేళ్లుగా క్రమం తప్పకుండా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే మహిళలు ఉత్సాహంగా ఓటు వేసే పరిస్థి**తికి కారణమని పోలింగ్ అనంతరం తలపండిన రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఓటర్లు, పెరిగిన పోలింగ్ శాతం, పోలింగ్ సరళిని నిశితంగా గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది.

మహిళల ఓట్లే అధికం

జిల్లాలో మొత్తం ఓటర్లు 16,34,122 మంది ఉండగా రాత్రి 9.30 గంటలకు అందిన సమాచారం మేరకు 11,98,364 ఓట్లు పోలయ్యాయి. ఆ సమయానికి జిల్లావ్యాప్తంగా 73.33 శాతం పోలింగ్ నమోదైంది. పురుషుల ఓట్లు 8,04,465 ఉండగా వీటిలో 5,87,587 పోలయ్యాయి. అలాగే మహిళల ఓట్లు 8,29,471 ఉండగా 6,10,681 ఓట్లు పోలయ్యాయి. పురుషుల కంటే మహిళల ఓట్లే ఎక్కువగా పోలవడం గమనార్హం. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఓటింగ్ నమోదులో ఒకే రకమైన సరళి కనిపించింది. తెల్లవారకుండానే తలుపు కొట్టి వలంటీర్లు తెచ్చిన పింఛన్ అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, డ్వాక్రా రుణమాఫీతో ప్రయోజనం పొందిన స్వయంశక్తి సంఘాల మహిళలు, ఆరోగ్యశ్రీతో ప్రాణాలు నిలుపుకొన్న వారి బంధువులు.. ఇలా ఒకరనేమిటి? ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన అన్ని వర్గాల ప్రజలూ ఏకతాటిన కదలడంతో ఉదయం నుంచి రాత్రి వరకూ పోలింగ్ బూత్‌లు ఓటర్లతో కిటకిటలాడుతూ కనిపించాయి.

చంద్రబాబుకు శాపనార్థాలు

ఎన్నికల నేపథ్యంలో పింఛన్లు ఇంటికి తీసుకుని రాకుండా వలంటీర్లను అడ్డుకున్న టీడీపీ అధినేత చంద్రబాబుకు పలువురు శాపనార్థాలు పెట్టారు. ఎవరో ఒకరి ఆసరా తీసుకుని ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులు, దివ్యాంగులు పలు పోలింగ్ బూత్‌ల వద్ద చంద్రబాబు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఓటర్లు ఉత్సాహంతో ఉరకలు వేస్తూ కనిపించారు. పోలింగ్ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ జరగాల్సి ఉండగా.. రాత్రి పది గంటలకు కూడా కూడా క్యూల్లో వేచి ఉన్న మహిళలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్నారనే విషయాన్ని స్పష్టం చేశారు. ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎన్ని ప్రలోభాలు, భౌతిక దాడులకు పాల్పడినా ఓటర్లు మాత్రం చెక్కు చెదరకుండా పోలింగ్ బూత్‌లకు వచ్చి ఈవీఎం బాక్సులు బద్దలయ్యేలా దంచి కొట్టారు. సాంకేతిక కారణాలతో పలు పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించాయి. అప్పటికప్పుడు పోలింగ్ అధికారులు మెషీన్లు మార్చి పోలింగ్ కొనసాగించారు.

ప్రశాంతంగా..

చెదురుమదురు సంఘటనలు మినహా జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం 8 గంటల వరకూ కాస్త మందకొడిగా సాగిన పోలింగ్ క్రమంగా ఊపందుకుంది. మధ్యాహ్నం రెండు గంటల తరువాత దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ మహిళా ఓటర్లు ఒకేసారి పోటెత్తడం కనిపించింది. రాత్రి 10 గంటలు దాటాక కూడా జిల్లాలోని పలు కేంద్రాల్లో పోలింగ్ జరుగుతూనే ఉంది. జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం రంప ఎర్రంపాలెం, గండేపల్లి మండలం మల్లేపల్లి, తాళ్లూరు, పిఠాపురం మండలం విరవ, విరవాడ తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు రాత్రయినా క్యూలోనే ఉన్నారు. అధికార వైఎస్సార్ సీపీతో పాటు ప్రతిపక్షాల నుంచి బరిలో నిలిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆయా పోలింగ్ బూత్‌లకు వెళ్లి ఓటింగ్ సరళిని నేరుగా పరిశీలించారు. జిల్లా కలెక్టర్ నివాస్ దంపతులు కాకినాడ శ్రీనగర్‌లోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు. గోకవరం మండలం కృష్ణునిపాలెం, కాకినాడ సిటీ రామకృష్ణారావుపేట, కరప మండలం పెదకొత్తూరు తదితర ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ నేతలపై టీడీపీ, జనసేన నాయకులు దౌర్జన్యాలకు దిగారు. జిల్లాలో పోలింగ్ ప్రక్రియ పూర్తయిన పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను కాకినాడ జేఎన్‌టీయూలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు తీసుకు వస్తున్నారు.



కొత్తపల్లి పోలింగ్ కేంద్రం వద్ద క్యూ కట్టిన ఓటర్లు

నియోజకవర్గం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
జగ్గంపేట	**2,29,863**	**1,75,204**	**76.22**
కాకినాడ సిటీ	**2,41,620**	**1,72,083**	**71.22**
కాకినాడ రూరల్	2,69,330	1,96,659	73.02
పెద్దాపురం	2,15,095	1,58,086	73.50
పిఠాపురం	2,36,409	1,85,832	78.61
ప్రత్తిపాడు	2,17,267	1,60,579	73.91
తుని	2,24,538	1,64,688	73.35

కాకినాడ జిల్లాలో...

మొత్తం ఓటర్లు	: 16,34,122
పోలైన ఓట్లు	: 11,98,364
పోలింగ్ శాతం	: 73.33
మొత్తం పురుష ఓటర్లు	: 8,04,465
పోలైనవి	: 5,87,587
పోలింగ్ శాతం :	73.04
మొత్తం మహిళా ఓటర్లు	: 8,29,471
పోలైనవి	: 6,10,681
పోలింగ్ శాతం	: 73.62
మొత్తం ట్రాన్స్‌జెండర్ ఓట్లు	: 186
పోలైనవి	: 96
పోలింగ్ శాతం :	51.61



తొండంగి మండలం ఎ.కొత్తపల్లిలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న 94 ఏళ్ల పోతుల రామయ్యమ్మ



ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధురాలు



కొత్తపల్లి మండలం నాగులపల్లిలో వృద్ధురాలిని ఓటు వేసేందుకు తీసుకు వస్తున్న దృశ్యం



జగన్నాథపురం ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలలో క్యూ కట్టిన ఓటర్లు



పోలింగ్ అనంతరం జేఎన్‌టీయూకే స్ట్రాంగ్ రూములో భద్రపరిచేందుకు ఈవీఎంలను స్వీకరిస్తున్న కలెక్టర్ నివాస్

న్యూస్‌రీల్

ఓటేసిన కలెక్టర్ నివాస్



ఓటు వేసి వేలికి సిరా గుర్తును చూపుతున్న కలెక్టర్ నివాస్ దంపతులు

కాకినాడ సిటీ: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ దంపతులు సోమవారం కాకినాడ శ్రీనగర్‌లోని నగరపాలక సంస్థ 23వ పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాధారణ ఓటరు మాదిరిగా పోలింగ్ బూత్‌కు లైన్‌లోనే ఉండి ఓటు వేశారు.

ఓటు వేసి వచ్చి మృత్యుఒడికి



సత్యనారాయణ మృతదేహం

మామిడికుదురు: గోగన్నమఠం గ్రామానికి చెందిన కర్రి సత్యనారాయణ (52) ఓటు వేసిన అనంతరం పోలింగ్ కేంద్రం బయటకు వచ్చి పిట్స్‌తో కుప్ప కూలిపోయారు. ఆయనను వెంటనే రాజోలు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు సత్యనారాయణ అదే గ్రామంలోని 203వ నంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేసిన అనంతరం ఈ ఘటన జరిగింది. చేపల వేట ద్వారా జీవనం సాగించే సత్యనారాయణకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. అతని మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

గుళికలు కలిపిన అన్నం తిన్న ఆవు మృతి

మరో ఆవుకు అస్వస్థత

అమలాపురం టౌన్: ఎవరో గుళికలు కలిపిన అన్నం పాడేయంతో ఆ అన్నాన్ని తిన్న ఆవు మృతి చెందింది. మరో ఆవు అస్వస్థతకు గురైంది. పట్టణంలోని కల్వకొలను వీధిలో సోమవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. పట్టణంలో సంచరించే ఈ రెండు ఆవులు గుళికల కలిపిన అన్నం తిని ఇబ్బంది పడుతున్న తరుణంలో స్థానిక గౌతమ మహర్షి గో సంరక్షణ సమితి గోశాలకు చెందిన గో సేవకులు స్పందించి తక్షణమే దానికి వైద్య సేవలు అందించే ఏర్పాట్లు చేశారు. పశు వైద్యాధికారి చీకట్ల వెంకట నారాయణ స్వయంగా వచ్చి వైద్య సేవలు అందించారు. ఓ ఆవు మృతి చెంది, మరో ఆవు అస్వస్థతకు గురికావడంతో గో సేవకులు ఆవేదన వ్యక్తం చేశారు. గోశాల సేవకులు కాశి రతన్‌రాజు, గొవ్వాల అచ్యుతరామయ్య, చాగంటి ప్రసాద్, పంజా స్వామి, పోతురాజు నరసింహరావు తదితరులు ఆవులకు వైద్య సేవలందించిన వారిలో ఉన్నారు.

ఓటరు మహాశయా.. వందనం

- ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్
- జిల్లా అధికార యంత్రాంగం ముందస్తు చర్యలు

కాకినాడ సిటీ: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది.. సుమారు రెండు నెలలుగా జిల్లా యంత్రాంగం చేసిన కృషి ఫలించింది. సోమవారం ఎన్నికల పోలింగ్‌లో చిన్న చిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. జిల్లాలో ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉన్న 1,640 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ విధానం ద్వారా ఓటింగ్ సరళిని జిల్లా ఎన్నికల పరిశీలకుడు ఎస్.గణేష్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ పరిశీలించారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఉదయం ఈవీఎంలు మొరాయించాయి. ఆయా ప్రాంతాల్లో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభం కావడంతో ఓటర్లు బారులు తీరి కనిపించారు. కొన్ని ప్రాంతాల్లో టీడీపీ నాయకులు ఓటమి భయంతో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, ఓటర్లపై దురుసుగా ప్రవర్తించారు. కాకినాడ నగరంలోని ఏటిమొగ, జగన్నాథపురం, గోగుదానయ్యపేట, ముత్తానగర్, ముగ్గుపేట, నాగరాజుపేట, సూర్యనారాయణపురం, సాంబమూర్తినగర్, సంజయ్‌నగర్, దుమ్ములపేట, కొత్తకాకినాడ తదితర ప్రాంతాల్లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున మోహరించి ఉండడంతో కొద్దిపాటి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ నాయకులు పోలింగ్ బూత్‌లకు 20 మీటర్ల దూరంలోనే ఉండి బహిరంగంగా తమ పార్టీకే ఓటు వేయాలని ప్రచారం చేయడం గమనార్హం. వారు ప్రచారం చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదని విమర్శలు వ్యక్తమయ్యాయి.

మూడు విభాగాలుగా విభజించి..

ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి రంగంలోకి దిగిన జిల్లా ఎన్నికల సెల్ వివిధ కోణాల్లో సమాచారాన్ని సేకరించింది. జిల్లా పోలీస్ యంత్రాంగం ఏర్పాటు చేసిన నిఘా విభాగ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, బృందం అందించిన సమాచారం కీలకంగా మారింది. వీటి ఆధారంగా పోలీసులు అత్యంత సమస్యాత్మక, సమస్యాత్మక, సున్నిత ప్రాంతాలను పక్కాగా గుర్తించారు. దీంతో జిల్లాలో 331 సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలను మోహరింపజేశారు.

షాడో పార్టీల సమాచారంతో..

ప్రతి అభ్యర్థితో పాటు అనుచరుల్లోనూ కీలకమైన వారిని అనునిత్యం వెంటాడటానికి జిల్లా పోలీసులు షాడో టీమ్స్‌ను రంగంలోకి దింపారు. ఈ బృందాలు ఎప్పటికప్పుడు వారి కదలికలను కనిపెట్టి సమాచారం అందిస్తూ వచ్చాయి. వీటి ఆధారంగా ఆయా ప్రాంతాల్లో బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసుకుంటూ వచ్చారు. పోలింగ్ రోజున కూడా పెద్ద ఎత్తున పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఫలితంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోగలిగారు. మరోపక్క రెండు నెలలుగా రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులకు కౌన్సెలింగ్, బైండోవర్‌లపై టాస్క్‌ఫోర్స్, పోలీసులు దృష్టి పెట్టారు. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో బయట, అజ్ఞాతంలో ఉన్నవారి వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ చర్యలు తీసుకున్నారు.

ఆ సమయం కీలకం

పోలింగ్ రోజు చివరి రెండు గంటల మధ్య సమయం అత్యంత కీలకం. ఈ వేళలోనే దొంగ ఓట్లు ఎక్కువగా పడటం, ఘర్షణలు చోటు చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని పోలీసు విభాగం ఆ రెండు గంటలూ అత్యంత అప్రమత్తమైంది. రిజర్వ్‌లో ఉన్న బలగాలను సైతం ఆయా ప్రాంతాల్లోకి పంపించి ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా తీసుకుంది. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకూ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 8.79 శాతం, సాయంత్రం 6 గంటలకు 68.71 శాతం పోలింగ్ నమోదయ్యింది. జిల్లాలో 16,32,122 మంది ఓటర్లు ఉండగా, సాయంత్రం 6 గంటలకు 11,22,753 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



సినిమా రోడ్డులోని సీబీఎం సింప్సన్ స్కూలు వద్ద బారులు తీరిన ఓటర్లు

నియోజకవర్గం	పోలింగ్ నమోదు శాతం				
	9–11 గంటలు	1 గంట	3 గంటలు	4 గంటలు	6 గంటలు
తుని	20.55	35.88	49.88	56.82	66.19
ప్రత్తిపాడు	23.23	37.65	52.52	55.62	67.68
పిఠాపురం	24.84	41.56	56.34	60.46	75.30
కాకినాడ రూరల్	25.21	40.84	52.01	55.71	67.08
పెద్దాపురం	23.44	35.33	50.67	56.85	68.57
కాకినాడ పట్టణం	24.64	39.02	52.45	53.64	65.29
జగ్గంపేట	23.36	41.15	54.76	57.15	70.98

జగమంత కుటుంబం మాది

- చేసిన అభివృద్ధే శ్రీరామరక్ష
- మళ్లీ వైఎస్సార్ సీపీకే పట్టం
- ఆ పార్టీ అభ్యర్థుల ధీమా

ప్రభుత్వం చేసిన అభివృద్ధే శ్రీరామరక్ష.. పేదలకు అందించిన పథకాలే కొండంత బలం, బలగం.. అందుకే జనమంతా వైఎస్సార్ సీపీకి మద్దతు పలికారు.. మళ్లీ పార్టీ విజయఢంకా మోగిస్తుందని, జగనన్న సీఎం కావడం ఖాయమని సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ధీమాగా ఉన్నారు. ఎన్నికల్లో ఓటర్లు తమ అమూల్యమైన ఓటు ద్వారా అది నిజం చేశారని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారి మాటలు ఇలా..

– కరప, తుని రూరల్, సామర్లకోట

మళ్లీ సీఎం వైఎస్ జగనే



ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి పదవి చేపట్టడం ఖాయమని ఎన్నికల ద్వారా ప్రస్ఫుటమైంది. పోలింగ్ సరళే ఇందుకు నిదర్శనం. కాకినాడ సిటీ పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ఉదయం నుంచే ఓటర్లు చైతన్యవంతులై ఓటు వేశారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు, వృద్ధులు, మహిళలు ఓటింగ్‌లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజా స్పందనను బట్టి వైఎస్సార్ సీపీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించి, మరోసారి అధికారాన్ని దక్కించుకుంటుంది.

– **ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి**, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కాకినాడ సిటీ

వైఎస్సార్ సీపీ హ్యాట్రిక్ ఖాయం



జగ్గంపేట నియోజకవర్గంలో ఓటర్లంతా వైఎస్సార్ సీపీకే అనుకూలంగా ఓట్లు వేశారు. ఇక్కడ పార్టీ విజయంతో హ్యాట్రిక్ సాధించడం ఖాయం. ఓటర్లంతా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలే మా విజయానికి కొండంత అండగా నిలుస్తాయి. ప్రతిపక్షాలు కుయుక్తులు పన్నినా, దుష్ప్రచారం చేసినా ఓటర్లు నమ్మలేదు. జగనన్నతోనే ప్రజలంతా ఉన్నారు.

– **తోట నరసింహం**, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, జగ్గంపేట

గెలుపు మనదే



కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయం ఖాయం. గ్రామాల్లో ఓటింగ్ సరళిని బట్టి ప్రజలు మా పక్షానే నిలిచారని తేటతెల్లమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన 32 రకాల సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి జరిగిన మేలే, మాకు కొండంత అండ అయ్యింది. అర్హతే ప్రమాణికంగా 32 వేల మందికి ఇళ్ల పట్టాలివ్వడం, విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడంతో వైఎస్సార్ సీపీకే ఓటర్లు పట్టం కట్టారు. సీఎం జగన్ ఐదేళ్లుగా అమలు చేసిన సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి విజయానికి కలిసి వచ్చే అంశం. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం తథ్యం. జిల్లాలో మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుంటాం.

– **కురసాల కన్నబాబు**, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, కాకినాడ రూరల్

సంక్షేమానికే అందరి ఓటు



సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమానికే అంతా ఓటేశారు. ఈ ఎన్నికల్లో అది ప్రస్ఫుటమైంది. ఓటర్లు తమ తీర్పు ఇవ్వడానికి గంటల తరబడి క్యూలో ఉండి మరీ జగనన్న నాయకత్వానికి మద్దతు ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టారు. టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు. ఓటర్లను ప్రలోభపెట్టడానికి కూటమి ఎన్ని కుయుక్తులు పన్నినా ఎవరూ నమ్మలేదు. జగనన్న రాజ్యాన్నే ప్రజలంతా కోరుకుంటున్నారు.

– **దవులూరి దొరబాబు**, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దాపురం

ఫ్యాన్ గాలిని ఆపలేరు



రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యాన్ గాలి వీచింది. వైఎస్సార్ సీపీకి ప్రజలందరి మద్దతు లభించింది. ఇక ఫ్యాన్ స్పీడ్‌ను ఎవరూ ఆపలేరు. మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు ఓటు ద్వారా చంద్రబాబుకు తగిన గుణపాఠం చెప్పారు. త్వరలో వచ్చే ఎన్నికల ఫలితాల్లో అది తేటతెల్లం అవుతోంది. కూటమి హామీలను ప్రజలెవరూ నమ్మలేదు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తిరిగి జగనన్నను సీఎం చేసేందుకు ఓటు అనే ఆయుధాన్ని సంధించారు. మళ్లీ వైఎస్సార్ సీపీ విజయం తథ్యం.

– **దాడిశెట్టి రాజా**, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుని

విజయం నాదే..



పిఠాపురం నియోజకవర్గంలో విజయం నాదే. రానున్న ఎన్నికల ఫలితాల్లో ఇదే నిజం కాబోతోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలన్న ఒకేఒక్క ఆకాంక్షతో ఎక్కువ మంది ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇప్పటికే ప్రత్యర్థి పార్టీకి ఓటమి తప్పదని తెలిసి దుకాణం సర్దేసుకుంది. ఇక ఆ పార్టీ వారు కనపడరు. నా ఎన్నికల ప్రచారంలో బ్రహ్మరథం పట్టి ఓట్లతో గెలుపును అందిస్తున్న పిఠాపురం ప్రజలకు రుణపడి ఉంటా. పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తా.

– **వంగా గీత**, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, పిఠాపురం

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



యానాం: యానాం పట్టణ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్టు సోమవారం ఎస్పీ రాజశేఖరన్ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక మార్కెట్‌లో సుమారు 30 నుంచి 35 ఏళ్ల వయసు గల పురుషుని మృతదేహాన్ని గుర్తించినట్లు తెలిపారు. పురుగు మందు వంటి విష పదార్థాలను సేవించి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావిస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని యానాం జీజీహెచ్ మార్చురీకి తరలించినట్లు చెప్పారు. వివరాలు తెలిసినవారు యానాం పోలీస్‌స్టేషన్ 0884–2321244, 6300035449, 978555246కు ఫోన్ చేయాలని కోరారు.

తలకాయలు లేచిపోతాయ్

- జనసేన అభ్యర్థి సమక్షంలో ఆ పార్టీ కార్యకర్తల దౌర్జన్యం
- వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడిని చంపుతామని బెదిరింపు
- కాకినాడ రూరల్ వేములవాడలో ఘటన




వేములవాడ పోలింగ్ కేంద్రం వద్ద అనుచరులతో వీరంగం వేస్తున్న జనసేన అభ్యర్థి పంతం నానాజీ

కరప: ‘ఒక్కొక్కరి అంతు చూస్తాం. ఈ రోజు తలకాయలు లేచిపోతాయి. ఎవరొస్తారో చూస్తాం’ అంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులపై కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో ఆ పార్టీ కార్యకర్తలు దౌర్జన్యం, బెదిరింపులకు దిగారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా కరప మండలం పెద కొత్తూరులో సోమవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. ఎన్నికల సరళిని పరిశీలించేందుకు నానాజీ తన అనుచరులు, పారుగూరు జనంతో కలసి ఆరు కార్లలో సాయంత్రం 5 గంటల సమయంలో వేములవాడ గ్రామానికి వచ్చారు. స్థానిక నాయకులను వెంట పెట్టుకుని పోలింగ్ కేంద్రంలోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అంతమంది జనంతో పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడమేమిటని వారిని స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు అడ్డగించారు. ఈ నేపథ్యంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి కురసాల కన్నబాబునుద్దేశించి ‘వాడొస్తే బూత్‌లోకి పంపిస్తారా?’ అంటూ రాయలేని పదజాలంతో నానాజీ దూషణలకు దిగారు. ఆయన మాట తీరుపై వైఎస్సార్ సీపీ నాయకులు తీవ్ర స్థాయిలో అభ్యంతరం చెప్పారు. ఈ క్రమంలో వారితో జనసేన శ్రేణులు వాగ్వాదానికి, తోపులాటకు దిగారు. పోలీసులు రంగప్రవేశం చేసి, ఇరు వర్గాల వారినీ చెదరగొట్టడంతో గొడవ సద్దుమణిగింది.

అనంతరం నానాజీ పెదకొత్తూరు గ్రామం వెళ్లారు. అదే సమయంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రానికి వెళ్తుండగా, తన అనుచరులు 60 మందితో కలసి గేటు వద్ద నానాజీ అడ్డంగా నిలబడ్డారు. లోపలకు వెళ్లడానికి దారివ్వాలని ఈశ్వరరావు కోరగా.. ‘పక్క నుంచి వెళ్లు’ అని నానాజీ దురుసుగా మాట్లాడారు. ఇదే అదనుగా అక్కడే ఉన్న వైఎస్సార్ సీపీ కార్యకర్త తోటకూర శ్రీనుపై జనసేన కార్యకర్తలు దౌర్జన్యం చేసి మొబైల్ ఫోన్ లాగేసుకుని, ఒక్కొక్కరి అంతు చూస్తామంటూ బెదిరించారు. ఈ రోజు తలకాయలు లేచిపోతాయి, ఎవరొస్తారో చూస్తామంటూ బెదిరించారు. ఈ క్రమంలో ఇరువర్గాల వారూ వాగ్వాదానికి దిగి, తోసుకున్నారు.

పోలీసులు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఇదిలా ఉండగా మధ్యాహ్నం తమ ఇంటి మీదకు బీరు సీసా విసిరి, తల తీసేస్తామంటూ జనసేన పార్టీ కార్యకర్తలు తమను బెదిరించి, భయభ్రాంతులకు గురి చేశారని ఈశ్వరరావు భార్య, మాజీ సర్పంచ్ చింతా దుర్గాశ్రీ తెలిపారు. జనసేన కార్యకర్తల నుంచి రక్షణ కల్పించాలని కోరారు. కూరాడలో కూడా జనసేన కార్యకర్తలు రెచ్చిపోయి వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై దౌర్జన్యానికి దిగడంతో రెండు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది. రాత్రి 9 గంటలకు కూడా పోలింగ్ నిర్వహించాల్సి వచ్చింది. కొరిపల్లి, గురజనాపల్లి గ్రామాల్లో కూడా జనసేన కార్యకర్తలు వీరంగం వేయడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

పలుచోట్ల ఘర్షణలు



గోకవరం మండలం కృష్ణునిపాలెంలో పోలింగ్ బూత్ వద్ద తలపడుతున్న టీడీపీ, వైఎస్సార్ సీపీ వర్గీయులు

గోకవరం: సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా జగ్గంపేట నియోజకవర్గంలో పలుచోట్ల ఘర్షణలు చోటు చేసుకున్నాయి. గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో టీడీపీ, వైఎస్సార్ సీపీ వర్గీయుల మధ్య ఘర్షణ తలెత్తింది. ఉదయం నుంచి ఇరుపార్టీల వారు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. సాయంత్రానికి తీవ్రంగా మారడంతో ఇరువర్గాల వారు పోలింగ్ కేంద్రం వద్ద ఒకరిపై ఒకరు దాడికి దిగారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి లాఠీచార్జి చేశారు. కిర్లంపూడి మండలం కృష్ణవరంలో టోల్‌గేట్ సమీపంలో టీడీపీ, వైఎస్సార్ సీపీ వర్గీయులు ఘర్షణకు దిగారు. జగ్గంపేట మండలంలోని పలు గ్రామాల్లో, గండేపల్లి మండలం తాళ్లూరు, మల్లేపల్లి, ఉప్పలపాడులో టీడీపీ, వైఎస్సార్ సీపీ వర్గీయుల మధ్య ఘర్షణ తలెత్తింది.

తొండంగి మండలంలో బాహాబాహీ

తొండంగి/అమలాపురం టౌన్: మండలంలోని పోలింగ్ బూత్‌ల వద్ద పోలీసులు, ప్రత్యేక బలగాల సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు. ఎ.కొత్తపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద ఏఎస్సై స్థానికులను లాఠీతో కొట్టడంతో వివాదాస్పదమైంది. వెంటనే ఎస్సై వినయ్ ప్రతాప్ అక్కడకు చేరుకుని విచారణ చేశారు.

గోపాలపట్నంలో ఘర్షణ

గోపాలపట్నంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 158 పోలింగ్ బూత్‌లో ఘర్షణ కారణంగా ఎన్నికల సిబ్బందికి సహాయకుడిగా ఉన్న పంచాయతీ బోరు ఆపరేటర్ పెదపాటి దిలీప్‌కు తీవ్రగాయాలయ్యాయి. దీంతో 108 అంబులెన్స్ సిబ్బంది ప్రాథమిక చికిత్స అందించి తుని ఆస్పత్రికి తరలించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్టు ఎస్సై బి.వినయ్‌ప్రతాప్ తెలిపారు. తాటియాకులపాలెంలో 218 పోలింగ్ బూత్‌లో ఏజెంట్ల మధ్య వచ్చిన వాగ్వివాదం కారణంగా సుమారు గంటపాటు పోలింగ్ నిలిచిపోయింది. ఎన్నికల అధికారులు, పోలీసులు సర్ది చెప్పడంతో పోలింగ్ యథావిధిగా కొనసాగింది.

కోనసీమలో ఘర్షణలు, తోపులాటలు

- అమలాపురం మున్సిపల్ కార్యాలయం, రవణం మల్లయ్య వీధి పోలింగ్ కేంద్రాల్లో వైఎస్సార్ సీపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఓట్ల విషయమై గొడవ పడ్డారు. కేకలు, తోపులాటలతో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అల్లవరం మండలం బెండమూర్లంక పోలింగ్ కేంద్రం వద్ద జరిగిన గలాటాలో పోలీసులు లాఠీ చార్జ్ జరపగా ఓ వ్యక్తి చేతికి గాయమైంది.
- సమనస పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగులు సైకిల్ గుర్తుకు ఓటేయాలంటూ ఓటర్లకు చెబుతున్నారని వైఎస్సార్ సీపీ శ్రేణులు నిలదీయడంతో ఇరు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. దీంతో రూరల్ సీఐ వీరబాబు, ఎస్‌ఐ శేఖర్‌బాబులు బలగాలతో ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. దీనిపై వైఎస్సార్ సీపీ నాయకులు ఆర్వో కేశవర్ధన్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు.
- చిందాడగరువు పోలింగ్ కేంద్రంలో ఒక యువకుడు దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించడంతో మరో వ్యక్తి గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు.
- నడిపూడిలో టీడీపీ కార్యకర్తలు ఓటర్లను వెంటబెట్టుకుని పోలింగ్ కేంద్రంలోకి తీసుకెళ్లి ఓట్లు వేయిస్తున్నారంటూ వైఎస్సార్ సీపీ శ్రేణులు అడ్డుకోవడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితి సద్దుమణిగించారు.
- బండారులంక పోలింగ్ కేంద్రం–11లో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఓటర్లను ప్రలోభపెడుతున్నారంటూ కొందరు అడ్డుకున్నారు. ఈ వివాదంలో సర్పంచ్ భర్త పెనుమాల ఏడుకొండలు తమను అడ్డగించి దాడి చేశారంటూ సరెళ్ల నాగమల్లేశ్వరరావు అనే వ్యక్తి ఏరియా ఆసుపత్రిలో చేరారు.



కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ మండలం నడిపూడిలో ఘర్షణ పడుతున్న ఇరువర్గాల వారు



తొండంగి మండలం గోపాలపట్నంలో పోలింగ్ బూత్‌లో జరిగిన ఘర్షణ కారణంగా గాయపడిన పంచాయతీ ఉద్యోగి పెదపాటి దిలీప్



ప్రత్తిపాడు మండలం ఒమ్మంగిలో నడవలేని స్థితిలోనూ ఓటు హక్కును వినియోగించుకొన్న వృద్ధురాలు

వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై
టీడీపీ వర్గీయుల దాడి



పల్లంలో టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు

కాట్రేనికోన: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తల ఇంటిపై టీడీపీ వర్గీయులు దాడి చేశారు. పల్లంలో టీడీపీ వర్గీయులు చేసిన దాడిలో మల్లాడి చిన ధర్మారావు, నరసింహమూర్తి గాయపడ్డారు. ఇరువురు పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. మల్లాడి చిన ధర్మారావుకు తలకు బలమైన గాయం కావడంతో వైద్యులు 13 కుట్లు వేశారు. మల్లాడి నరసింహమూర్తి తలకు బలమైన గాయం కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. టీడీపీ వర్గీయుల దాడిలో అరధాని శ్రీను గాయపడ్డారు. పల్లంలో అడుగడుగునా ఇరువర్గాలు కవ్వింపు చర్యలకు దిగడంతో పోలీసులు సమయస్ఫూర్తిగా వ్యవహరించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. కుండలేశ్వరం, కందికుప్ప, బలుసుతిప్ప తదితర గ్రామాలలో టీడీపీ, వైఎస్సార్ సీపీ వర్గీయులు కొట్లాటకు దిగారు. ముమ్మిడివరం సీఐ కొండయ్య ఆధ్వర్యంలో పోలీసులు తక్షణమే స్పందించి ఘటనా స్థలాలకు చేరుకుని ఇరు వర్గాలను చెదర గొట్టడంతో పరిస్థితి అదుపులోనికి వచ్చింది. పల్లంలో బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



పల్లంలో టీడీపీ వర్గీయుల దాడిలో గాయపడిన మల్లాడి చిన ధర్మారావు

పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై అధికారుల అలసత్వం

ఓట్లు వేసే పరిస్థితి లేక వెనుదిరిగిన ఓటర్లు

కాట్రేనికోన: మండలంలో బ్రహ్మసమేధ్యం, పల్లం పంచాయతీలలో అధికారులు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు ఓటు వేసేందుకు అనుకూలంగా లేకపోవడంతో ఓటర్లు వెనుదిరిగి వెళ్లిపోయారు. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉన్నా అంటీముట్టనట్టు వ్యవహరించడంతో ఓటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బలుసుతిప్ప గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు పోలింగ్ కేంద్రాలలో లోపలికి వెళ్లేందుకు మాత్రమే మార్గం ఉండటం, ఓటు వేసి బయటకు వచ్చే పరిస్థితి లేక పోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఇతర ప్రాంతాల నుంచి సహితం గ్రామాలకు వచ్చిన ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద అధిక సంఖ్యలో బారులు తీరారు. పోలింగ్ సజావుగా సాగకపోవడంతో పోలింగ్ కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలో నిలబడలేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై ఓటర్లు మండి పడ్డారు. కనీసం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలోఅధికారులు విఫమయ్యారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో జరిగిన తోపులాటలో మహిళలకు గాయాలు అయ్యాయి. ఈ ప్రాంతంలో మరొక పాఠశాల భవనాలు ఖాళీగా ఉన్నప్పటికీ ఇరుకు గదులలోనే పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు పడుతున్న ఇబ్బందులపై మీడియా ప్రతినిధులు తహసిల్దారు దాసరి ప్రశాంతిని వివరణ కోరగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు విషయంలో తనకు సంబంధం లేదని, ఎన్నికల కమిషనర్, ఆర్‌ఓలు చూసుకోవలసి ఉందన్నారు.



బలుసుతిప్ప పోలింగ్ కేంద్రం లోపలికి వెళ్లేందుకు ఓటర్ల తోపులాట

ఓటుహక్కు వినియోగించుకున్న ముద్రగడ ...



కిర్లంపూడిలో కుటుంబ సమేతంగా ఓటుహక్కు వినియోగించుకున్న ముద్రగడ పద్మనాభం

కిర్లంపూడి: కాపు ఉద్యమ నేత, వైఎస్సార్ సీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కుటుంబ సమేతంగా కిర్లంపూడి మెయిన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌కు సోమవారం ఉదయం ఏడు గంటలకు చేరుకున్నారు. బూత్‌లో తొలి ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం యువ నాయకుడు ముద్రగడ గిరిబాబు, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించారు.

సూర్యప్రభ వాహనంపై వీరేశ్వరుడు



సూర్యప్రభ వాహనంపై భద్రకాళీ సమేత వీరేశ్వరుడు



స్వామి, అమ్మవార్లకు పంచామృతాభిషేకం నిర్వహిస్తున్న పండితులు

వైభవంగా రుద్రహోమం

ఐ.పోలవరం: నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు మూడురోజులుగా అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలు శైవాగమ పద్ధతిలో స్వర్ణ రుద్రాక్ష కంకణ, స్వర్ణ సింహతలాట సన్మాన గ్రహీత, రాష్ట్ర ఆదిశైవ అర్చక సంఘ అధ్యక్షుడు యనమండ్ర సత్యసీతారామ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చక స్వాముల, అధికారుల పర్యవేక్షణలో ఈ అయిదు రోజుల క్రతువు జరుగనుంది. సోమవారం ఆలయంలో ఉదయం గవ్యాంతం, పంచవింశతి, కలశస్థాపన పూర్వక అభిషేకం, సరస్వతి హోమం, రుద్రహోమం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వార్లను ప్రత్యేకంగా అలంకరించిన ‘సూర్య ప్రభ’ వాహనంపై ఊరేగించారు. పచ్చిపూలతో స్వామివారి, అమ్మవారి అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను ఆలయ ఈఓ మాచిరాజు లక్ష్మీనారాయణ పర్యవేక్షిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ఆవరణలో భారీ చలువ పందిళ్లు, పచ్చిపూల అలంకరణ, విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు.

ఓటమి భయంతో
టీడీపీ కవ్వింపు చర్యలు

- వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నేతలపై దాడులు
- మాజీ కార్పొరేటర్ రోకళ్ల సత్యకు గాయాలు
- ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్పీ

కాకినాడ: ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఓటమి భయంతో టీడీపీ నేతలు కాకినాడ జిల్లాలోని పలు ప్రాంతాల్లో దాడులకు తెగబడ్డారు. ఏదో ఒక విధంగా అలజడులు సృష్టించి పోలింగ్‌కు అంతరాయం కలిగించి ఓటర్లను భయపెట్టే లక్ష్యంతో చేసిన వీరి ప్రయత్నం ఉద్రిక్తతలకు దారితీసింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు. ఘర్షణలో కాకినాడ వైఎస్సార్ సీపీకి చెందిన మాజీ కార్పొరేటర్ రోకళ్ల సత్యనారాయణ(సత్య) గాయపడ్డారు.

కాకినాడలో టీడీపీ కవ్వింపు చర్య

కాకినాడ రామకృష్ణారావుపేట ప్రాంతంలో పోలింగ్ సరళి తమకు వ్యతిరేకంగా కనిపించడంతో కొంతమంది టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఇతర జిల్లాల నుంచి వచ్చిన కొంతమంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలను రెచ్చగొట్టేలా వ్యవహరించారు. ఉదయం నుంచి ఈ తరహాలో రెచ్చగొడుతున్న నేపథ్యంలో ఇరువర్గాల మధ్య మాటల యుద్ధం సాగింది. ఓ దశలో జగన్నాథపురం ప్రాంతానికి చెందిన వనమాడి ఉమామహేశ్వరరావు, చింతా కామేష్ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు రోకళ్ల సత్యపై దాడి చేశారు. ఘటనలో రోకళ్ళ చేతికి గాయమై ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్ రోకళ్ళను కలిసి పరామర్శించారు. ఘర్షణ నేపథ్యంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆస్పత్రికి వెళ్లి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

కరపలో దౌర్జన్యం

కాకినాడ రూరల్ కరప మండలం పెదకొత్తూరు గ్రామంలో జనసేన నాయకులు వైఎస్సార్ సీపీ కార్యకర్తలపై పోలింగ్‌బూత్ వద్ద దాడికి దిగారు. చేతిలోని సెల్‌ఫోన్ లాక్కుని దౌర్జన్యం చేశారు. స్థానిక నాయకులు చింతా సత్యనారాయణపై ఈ దాడి జరిగింది. జనసేన అభ్యర్థి పంతం నానాజీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలంతా వైఎస్సార్ సీపీ సానుభూతిపరులను చంపుతామంటూ బెదిరింపులకు పాల్పాడ్డారు. పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీయడంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని చక్కదిద్దారు.

కృష్ణునిపాలెంలో లాఠీచార్జి

జగ్గంపేట నియోజకవర్గంలోని సమస్యాత్మక ప్రాంతమైన కృష్ణునిపాలెంలో టీడీపీ నేతల కవ్వింపు చర్యలు కారణంగా ఘర్షణ వాతావరణం నెలకొంది. క్యూలో ఉన్న ఇరు వర్గాల మధ్య మాటామాటా పెరిగి కొట్లాటకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ఘర్షణను నివారించేందుకు పోలీసులు లాఠీచార్జి చేయాల్సి వచ్చింది.